TIMES OF VARTHA (07-06-2025)AMD_nelgiri main pages (13-02).qxd 6/7/2025 6:30 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శనివారం, 07 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 312 పేజీలు 08 వెల : 6/-


## తెలంగాణ సోయి లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది



3లో..

దాశరథి శత జయంతిని ప్రభుత్వం నిర్వహించకపోతే జాగృతి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం

వానాకాలం వచ్చినా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయరా..?

రేషన్ షాపుల్లో ప్రజలు పడుతోన్న వెతలను తీర్చాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## పట్టణాల్లో జి+3 మోడల్



8లో..

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కార్యరూపం

తొలివిడతలో హైదరాబాద్‌లోని 16 మురికివాడల్లో అమలు

సమీక్షా సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# బిఆర్ఎస్ కాదు.. డిఆర్ఎస్

## (డిఆర్ఎస్)దయ్యాల రాష్ట్ర సమితి

సొంత ఇంటి ఆడబిడ్డ తమ పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆరోపిస్తుంటే

ఫామ్ హౌస్‌లో నిద్రపోతున్న నాయకుడు

డిఆర్ఎస్ కొరివి దయ్యాలను రాష్ట్ర పోలిమెరులు దాటేంత వరకు ప్రజలు తరిమికొట్టాలని సీఎం పిలుపు

ఆగమైపోయిన తెలంగాణను తాము పునర్నిర్మాణం చేయబోతున్నాం

కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని కమిషన్ నోటీసులు ఇస్తే ఎదురుదాడికి దిగుటమా?.

ఇంత బలుపు ఎందుకు ఆ నాయకుడికి?

మోడీ సబర్మతిని నిర్మించుకోవచ్చు..

యోగి గంగానదిని ఢిల్లీలో యమునా నదిని ప్రక్షాళన చేసుకోవచ్చు?

కానీ టిఆర్ఎస్, బిజెపి ఒక్కటై వ్యతిరేకించిన మూసి ప్రక్షాళన చేసి తీరుతాం?

గత ఎన్నికల్లో 50 వేలు జేబులో లేని నాయకులకు 50 వేల మెజార్టీ ఓట్లతో ఎమ్మెల్యేలుగా గెలిపించిన ఘనత ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

శ్రీ లక్ష్మీనరసింహస్వామి శక్తి మహత్యం అమోఘం. ప్రజల ఆకాంక్షలు మేరకు యాదగిరిగుట్టను అభివృద్ధి పరుస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేవుడిని వివాదాల జోలికి లాగకూడదన్నది నాఅభిమతం. యాదగిరిగుట్టలో జరిగిన అపచారానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూల్యం చెల్లించుకోలేదా అని, ఆయన చేసిన పాపాలు ఎక్కడికి పోవని ముఖ్యమంత్రి శాప నార్ధాలు పెట్టారు. నన్ను ఆ కారణంగా జైల్లో పెట్టిన నాయకుడిని తొడగొట్టి తొక్కుకుంటూపోయి ఓడించి తెలంగాణ రాష్ట్రా ముఖ్యమంత్రి అయ్యానని, నా ఆశయం నెరవేరిందని సీఎంకు నాడు జరిగిన అవాంఛనీయ సంఘటనను గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తిరుమలపురం గ్రామంలో సుమారు రూ.1051.45 కోట్ల విలువ చేసే పలు అభివృద్ధి పనులను పరిచయ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించింది వీఆర్ఎస్ పార్టీ కాదని దయ్యాల రాష్ట్ర సమితిని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.ఈ ఆరోపణలు చేస్తున్నది తాను కాదని బి ఆర్ ఎస్ పార్టీలో దయ్యాలు చేరాయని, తన పార్టీ ఆడబిడ్డ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పలేక దయ్యాల నాయకుడు తన ఫామ్ హౌస్ లో కుంభ నిద్రపోతున్నాడని ఆరోపించారు. అందుకే ఈ బహిరంగ సభ వేదిక ద్వారా తెలంగాణ ప్రజలకు పిలుపునిస్తున్నా. దయ్యాల రాష్ట్ర పార్టీలో ఉన్నది దయ్యాలు కాదని కొరివి దయ్యాలని, వాటిని తెలంగాణ పొలిమేరలు దాటించేంతవ రకు రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలదని దానికి మీ సహకారం కావాలని పిలుపునిచ్చారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి జరిగిందని ఆ కమిషన్ నోటీసు జారి చేస్తే డిఆర్ఎస్ పార్టీ నాయకుడుకి ఇంత అహంకారమా అని ఉచితంగా విమర్శించారు. నీ బిడ్డ అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చుకొమని హితో పలికారు. బంగారు తెలంగాణ చేస్తానని గద్దె నెక్కిన కేసీఆర్ బొందలగడ్డగా చేసి తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని సి ఏం విమర్శించారు. ఆగం ఆగం చేసి పోయిన తెలంగాణను తమ ప్రభుత్వం పున్నమి నిర్మించుకోబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా వ్యక్తపరిచారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సబర్మతి నదిని ప్రక్షాళన చేసుకోవచ్చని, అదే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి గంగానదిని ప్రక్షాళన చేసుకోవచ్చని, అలాగే ఢిల్లీలో మూసినది ప్రక్షాళన చేసుకోవచ్చని, అదే తెలంగాణ రాష్ట్రంలో మూసీ నది ప్రక్షాళన చేసుకుంటే తప్పేంటని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీలో ఎంతగా అడ్డుకున్న మూసి ప్రక్షాళన చేసి తీరుతామని ఈ ప్రాంత ప్రజలకు సాగు,తాగు నీరుతావుని అందిస్తామని ఆయన ప్రతిజ్ఞ పూనారు.రాష్ట్ర ప్రజలు సహకరిస్తే తెలంగాణను 10 ఏళ్లలో ఒక ట్రిలియన్ ఎకానమీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ పేద ప్రజలు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా నిలబెడతానని, జపాన్, సింగపూర్ సరసన రాష్ట్రాన్ని నిలుపుతానని అన్నారు. దేశంలో వందేళ్లలో ఎవరు చేయని విధంగా మొదటిసారి కులగణను చేపట్టి రాష్ట్రంలో 56.36% బలహీన వర్గాలు ఉన్నారని లెక్కలు తీశామన్నారు. విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, 600 బస్సులను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా చేశామని, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పాఠశాల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించమన్నారు. రాష్ట్రవ్యాప్తం గా నిరుపేదలకు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గతం నుండి పేదోడు ఇందిరమ్మ ఇండ్లలోనే ఉంటున్నాడని చెప్పారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని, ఎట్టి పరిస్థితులలో గంధమల్ల రిజర్వాయర్ ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునే విధంగా 100 నియోజకవర్గాలలో 20వేల కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా

మిగతా 8లో..

## ఇక నెలకు రెండుసార్లు క్యాబినెట్

15 రోజులకోసారి నిర్వహణ

మొదటి, మూడో శనివారం మంత్రివర్గం :

సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇక నుంచి ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలను నిర్వహిస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా మొదటి, మూడో శనివారం మంత్రివర్గ సమావేశాలు జరుగుతాయని వివరించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలనీ, అందుకే రెండు, మూడు నెలలకోసారి కాకుండా నెలకు రెండు సార్లు నిర్వహిస్తామని వివరించారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రివర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.ఇప్పటి వరకు 17 సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని తెలిపారు.

## కేసీఆర్‌ను ఈటల ఇరికిస్తారా ?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈటల రాజేందర్ కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. ఆయన ఇచ్చే స్టేట్‌మెంట్ చాలా కీలకం. ముఖ్యంగా అంతా కేసీఆరే చేశారని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు వాంగ్మూలాలు ఇచ్చారని ప్రచారం జరుగుతున్న సమయంలో ఈటల రాజేందర్ చెప్పే విషయాలు కీలకం. ఆయన కూడా కేసీఆరే అంతా చేశారని అంటే.. బీఆర్ఎస్ చీఫ్‌గా గడ్డు పరిస్థితులు ఎదురు కావొచ్చు. కాళేశ్వరం రీ డిజైన్ సమయంలో ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రి. ఆయనే నిధుల విడుదలకు సంతకాలు చేశారు. నిజానికి కేసీఆర్ సీఎంగా ఉంటే.. మంత్రులకు చెప్పిన చోట సంతకాలు చేయడం తప్ప మరో స్వేచ్ఛ ఉండదని అంటారు. కానీ ఏం జరుగుతుందో విషయాలన్నీ తెలుస్తాయి. ఈటలకు ఇంకా బాగా తెలుస్తాయి. ఈ విషయాలు ఆయన కాళేశ్వరం కమిషన్ ముందు చెబుతారా లేదా అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. ఒకప్పుడు ఈటల రాజేందర్, కేసీఆర్ సన్నిహితులు. కానీ తర్వాత ఈటల రాజేందర్ ను పార్టీ నుంచి పంపడానికి కేసీఆర్



చాలా కుట్రలు చేశారు. తప్పుడు ప్రచారాలు చేయించి.. ఎస్సీల భూముల్ని కబ్జా చేశాడని నిందలు వేయించారు. చాలా ఆరోపణలు చేశారు. చివరికి పార్టీ నుంచి బయటకు పంపారు.

మిగతా 8లో..

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

కాంగ్రెస్‌పై చేసిన అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పండి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధా నం చెప్పాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభు త్వంపై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ

మిగతా 8లో..

## బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

దేవరకద్రలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



"వెనుకబడిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం.. అందుకు కావాల్సిన నిధులు సంపూర్ణంగా విడుదల చేస్తాం.. ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్ర అభివృద్ధి ఉంటుంది" అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం దేవరకద్ర నియోజక వర్గం మూసాపేట, నవాబుపేట మండలాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కొండాపూర్ రుద్రారం, చౌడూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అనంతరం మూసాపేట మండలంలో ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. ఆర్అండ్ఆర్, భూ సేకరణకు సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేస్తామన్నారు. నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్ల మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించేందుకు నిధులు విడుదల చేస్తామన్నారు. ఉద్దండపూర్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి రూ.70 కోట్లు విడుదల చేశామని, భవిష్యత్‌లో ఎన్ని నిధులు అవసరమైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

మిగతా 3లో..

## రాజన్న కొడెలపై రాజకీయం వద్దు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



దండుపాళ్యం బ్యాచ్‌లా ఇష్టారీతిలో పదేళ్లు రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంటే విష పురుగులై అడ్డుపడుతున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి కొండా సురేఖ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజన్న కోడెలపై రాజకీయం చేయవద్దని, గడిచిన పదేళ్లలో వేములవాడ ఆలయానికి సంబంధించి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. ఘటనపై స్పందించి బాధ్యతాయుతంగా చర్యలు తీసుకున్నామని అయినా బురద రాజకీయాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దిగజారుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేసేముందు పదేళ్ల దుర్మార్గ పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవుపలికారు. వేములవాడ రాజన్న ఆలయానికి కెసిఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని మంత్రి గుర్తు చేశారు.నేటి కోడెల దుస్థితికి కెసిఆర్ పాలనే కారణమని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవం తంగా పుష్కరాలు నిర్వహించిందని, 30 లక్షల మంది భక్తులు పుష్కరాలకు వచ్చినా ఎటువంటి ఇబ్బందులు కలగలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025



## ఎడపల్లి మండలంలో వరి నాట్లు షురూ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలో ఖరీఫ్ పంట కోసం రైతులు వరి నాట్లు ప్రారంభించారు. రబీ వరి పంట నూర్పిడి ముగియగానే రైతులు ఖరీఫ్ పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గత నెలరోజుల క్రితం నుండే వరి నారు సిద్ధం చేసుకొన్నారు రైతులు. ఎడపల్లి మండలంలో ఖరీఫ్ పంటలు వేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో బోరు బావుల వద్ద రైతులు వరి నారు మళ్లను సిద్ధం చేసి ఉంచుకొని రైతులు విత్తనాలు వేశారు. నారు పెరిగి పెద్దవుతున్న తరుణంలో బోరుభావుల వద్ద సిద్ధం చేసుకొన్న పంటపొలాల్లో వరి నాట్లు వేయడం ప్రారంభించారు. యూపీ, బీహార్, పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన సుమారు100మంది కూలీలు ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్, గ్రామశివారులో నాట్లు వేయడం ప్రారం భించారు. వరినాట్లకు ఎకరాకు రూ.3800వేల రూపాయలు చొప్పున కూలీ చెల్లిస్తున్నట్లు రైతులు చెబు తున్నారు. 20మంది కూలీలు ఒకేరోజు 8నుండి 10ఎకరాలు నాట్లు వేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల కూలీల వల్ల నాట్లు జరుగుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

# తెలంగాణకు శాపం కానున్న బనకచర్ల

### సీనియర్ జర్నలిస్టు జమాల్పూర్ గణేశ్

### జమాల్పూర్ గణేశ్ కు హరిదా తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ పురస్కారం ప్రదానం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణకు తీవ్ర నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని, తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు కావలసిన మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని సీనియర్ జర్నలిస్ట్ జమాల్పూర్ గణేష్ అన్నారు. స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ మహెూత్సవ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజలంతా ఈ రెండు అంశాలలో ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏ నీళ్ల కోసం అయితే తెలంగాణ ఉద్యమం జరిగిందో మళ్లీ ఈ సందర్భంలో మరో ఉద్యమానికి తెర తీయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. మేధావులు రాజకీయ శక్తులు కలిసి పోరాడాలని, ఈ అంశాలు తెలంగాణ ఆత్మతో ఆలోచిస్తేనే అర్థమవుతాయని ఆయన వివరించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవిత నిర్వహించిన మహాధర్నా బనకచర్ల అంశాన్ని చర్చనీయాంశంగా చేసిందన్నారు. పాలకుల పట్ల ఎవరి ధోరణి వారిదైనా బనకచర్ల తెలంగాణను ఎడారి చేస్తుందని, కాళేశ్వరం తెలంగాణకు ఎంతో మేలు చేసే ప్రాజెక్టు అని ఈ రెండు అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదికతో కలిసి హరిదా రచయితలు నిజామాబాద్ నుంచి బాసర వరకు చేసిన పాదయాత్ర, కలాల కవాతు వంటి కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య ఘట్టాలని గుర్తు చేసుకున్నారు. జిల్లా తెలంగాణ ఉద్యమంలో సాహిత్య ఉద్యమాన్ని సమాంతరంగా హరిదా రచయితల సంఘం నడిపిందని అభినందించారు. జమాల్ పూర్ గణేష్ నిత్య చైతన్య శీలి.. గణపురం దేవేందర్ జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో సబ్బండవర్ణాలను భాగస్వాములుగా చేయడంలో జమాల్పూర్ గణేశ్ నిర్వహించిన పాత్ర ఆదర్శనీయమని ఆయన నిత్య చైతన్య శీలి అని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మేధావులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు ఇలా అందరితో మంచి సంబంధాలు కలిగి ఉండి ఉద్యమ ఉధృతికి జమాల్పూర్ గణేశ్ అందించిన తోడ్పాటు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ సంవత్సరం గణేశ్ కు " తెలంగాణ ఆవిర్భావ మహెూత్సవ పురస్కారాన్ని" అందజేయడం గర్వకారణంగా భావిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ కవి పంచ రెడ్డి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిజంలో ప్రమాణాలు నెలకొల్పిన వ్యక్తి గణేశ్ అని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని అభినందించారు. తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన అన్యాయంపై సంపూర్ణ అవగాహన కలిగి తోటి ఉద్యమకారులను, ప్రజలను ఉత్తేజ పరచడంలో జమాల్పూర్ గణేశ్ కీలకపాత్ర పోషించాడని అన్నారు. తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ వార్తలు రాయడంలో గణేశ్ శైలి ప్రత్యేకమని కొనియాడారు. ప్రముఖ కవి దారం గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేస్తూ ఆయన రాసిన వార్తలు వ్యాసాలు కొత్త విషయాలు తెలియజేశాయని అన్నారు. ఇందూరు యువత అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ ఉద్యమంలో గణేష్ పెద్దన్న పాత్ర పోషించాడని తన అనుభవాలను తెలియజేశాడు. సీనియర్ జర్నలిస్టు గంగాదాసు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఇంత గొప్పదో జమాల్పూర్ గణేశ్ అనుభవాలు తెలియజెప్పుతాయని అన్నారు. సీనియర్ న్యాయవాది తెలంగాణ ఉద్యమకారుడు అంతడుపుల ఆశా నారాయణ మాట్లాడుతూ తెలంగాణ విద్యావంతుల వేదిక ద్వారా మేధావులను కూడగట్టడంలో తనలాంటి వారిని ప్రోత్సహించడంలో జమాల్పూర్ గణేశ్ ఆదర్శంగా ఉన్నాడని అన్నారు. నవీపేట్ జేఏసీ చైర్మన్ డాక్టర్ సల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యమంలో ఎంతమంది పాల్గొన్నా వారిని సమన్వయ పరిచిన వారి గొప్పతనం మాటల్లో చెప్పలేని జమాల్పూర్ గణేశ్ సమన్వయకర్తగా ఉద్యమాన్ని ప్రతి పల్లెలోకి చేర్చాడని అన్నారు. ప్రముఖ కవి గాయకుడు సిర్పలింగం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో అనేకమంది కళాకారులను ఆహ్వానించి ధూంధాంలను నిర్వహించడం ద్వారా నిజామాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి గుత్ప ప్రసాద్, నాగనాథ్ థామస్కర్, రాయల మధు, బంగ్లా సాయిలు, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, వినయ్, సిర్పలింగం, డాక్టర్ సల్ల సత్యనారాయణ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, రూపేశ్ కుమార్, నరాల సుధాకర్, పంచ రెడ్డి లక్ష్మణ్, దారం గంగాధర్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు జమాల్పూర్ గణేశ్ కు "హరిదా తెలంగాణ ఆవిర్భావ మహెూత్సవ పురస్కారాన్ని" అందజేసి ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా హాకీ జట్టు ఖరారు...

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ రిపోర్టులకు నిజామాబాద్ జిల్లా జట్టు ఖరారైంది. తెలంగాణ హాకీ అసోసియేషన్ సూచనల మేరకు ఈనెల 9 నుంచి 11 వరకు అదిలాబాద్ జిల్లాలో జరగబోయే సబ్ జూనియర్ పురుషుల అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ కు గాను ఆర్మూర్ జావిద్ భాయ్ మినీ స్టేడియంలో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల తుది జట్టును ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికకు దాదాపుగా 55 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 8న ఆర్మూర్ నుంచి బయలుదేరుతుందని నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖులు ఇరవత్రి రాజశేఖర్ హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఇద్దరు క్రీడాకారులకు స్పోర్ట్స్ షూస్ అందజేశారు. తాను స్వతహాగా హాకీ క్రీడాకారులని, క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అంత కాకుండా క్రికెట్ అనే క్రీడను ఎక్కువగా ఇష్టపడే సందర్భంలో మన ఆర్మూర్ ప్రాంతం నుంచి ఎందరో హాకీ క్రీడాకారులు ఇప్పుడు వ్యాయామ ఉపాధ్యాయులుగా స్థిరపడి హాకిని జిల్లా లోని నలుమూలల విస్తరిస్తున్న వీరిని అభినందించారు. కేవలం క్రీడల తోనే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పింజ సురేందర్, సంయుక్త కార్యదర్శి చిన్నయ్య, ఈసీ మెంబర్ సదక్ నాగేష్, కార్యనిర్వాహక కార్యదర్శి కాంద్ర అంజు, సీనియర్ హాకీ క్రీడాకారులు సంతోష్ ఠాకూర్(పి.డి) గంగాధర్, కత్తి శీను, ఈరవత్రి ఫౌండేషన్ సభ్యులు, అర్గుల్ సురేష్, రాంప్రసాద్, సదక్ ప్రమోద్, ఇస్తకుడ్డిన్, కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయం తరగతులకు ఆటంకాలు ఉండొద్దు

### మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## బోధన్ లో కార్డన్ సెర్చ్...

### నేరాల నియంత్రణ కొరకే...

### ఏసీపీ శ్రీనివాస్...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బోధన్ పట్టణం అంబేద్కర్ కాలనీలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. సరైన ధ్రువపత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను సీజ్ చేశారు. నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటనారాయణ, బోధన్ రూరల్, ఎడపల్లి, రెంజల్ ,రుద్రూర్ ,వర్ని, కోటగిరి మండలాల ఎస్సై లు పాల్గొన్నారు.

## హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిందూ ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలో జరిగిన పలు దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దేవాలయాల సందర్శన ద్వారా పిల్లలకు మన సాంస్కృతిక విలువలను తెలియజేయాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని శ్రీ రామ శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయం - న్యాల్కల్ రోడ్, శ్రీ భక్త గణేష్ ఆంజనేయ స్వామి దేవాలయం సీతారాంనగర్ కాలనీ, శ్రీ మహా మైసమ్మ దేవాలయం నాందేవాడ, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం (గణపతి, నవగ్రహ, నాగదేవతలతో) సారంగాపూర్ ఆలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కళ్ళను కాపాడుకోవడం ప్రధాన బాధ్యత

### ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ జోషి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వృద్ధాప్యంలో కళ్ళను కాపాడుకోవడం చాలా ముఖ్యమని సీనియర్ సిటిజన్లకు, పెన్షనర్లకు ఐస్క్రీనింగ్ టెస్ట్ ను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ జోషి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ లోని ఆల్ పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ భవన్ లో అగర్వాల్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఐ క్యాంపునకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు పెన్షనర్లకు ఐ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కే రామ్మోహన్ రావు, ఈవిల్ నారాయణ, ఎండి హమీదుద్దీన్, సాంబశివరావు, లక్ష్మీ నారాయణ, లావు వీరయ్య, రైసుద్దీన్, సిర్ప లింగయ్య, మధుసూదన్, అగర్వాల్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సుమారు 140 మంది పెన్షనర్లకు వివిధ రకాలైన టెస్టులను నిర్వహించారు.

## అమ్రాద్‌లో బడిబాట..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామంలో బాడీబాట కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయులు సురేష్, ప్రథమిక పాఠశాల ప్రధానోపాధ్యయులు లక్ష్మినారాయణ, బడిబాట కార్య క్రమంలో భాగంగా గ్రామంలో వాడవాడలు తిరుగుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, ఏకరూపదుర్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచితంగా అందిస్తున్నదని, అంత కాకుండా మధ్యాహ్నభోజనం అందిస్తున్నదని, తెలియజేశారు. ప్రభుత్వపాఠశాలలో అర్హులైన విద్యావంతులచే నాణ్యమైన బోధన అందిస్తున్నారని తెలియజేశారు. అందుకని పిల్లల తలితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలో చదివించాలని కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఇరు పాఠశాల ఈ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ సెక్రెట్రి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బీజేపీ నాయకులు బాధితులకు పంపిణీ చేశారు. ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి, అదేనుసారం, మాక్లూర్ మండల బీజేపీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిదినుండి విడుదలైన చెక్కులు, మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన దర్గలరవి కి 23, 500 రూ, లు. చెక్కును అందించారు.. వీరు అనారోగ్యం చేత ఆస్పిటల్లో యుండి చికిత్స తీసుకున్నారు. బాధితులు ఆర్థిక సహాయం కోసం అర్తించగ ,ఎమ్మెల్లె రాకేష్ రెడ్డి చొరువతో లభించాయని నాయకులు తెలిపారు. బాధితులు ఈ సందర్భంగా ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు హన్మగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనీల్ కుమార్ కులకర్ణి, శివ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025



# తెలంగాణ సోయి లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది

**దాశరథి శత జయంతిని ప్రభుత్వం నిర్వహించకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం**

**వానాకాలం వచ్చినా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయరా..?**

**రేషన్ షాపుల్లో ప్రజలు పడుతోన్న వెతలను తీర్చాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





తెలంగాణ సోయి లేని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోందని, తెలంగాణ మట్టిలో పుట్టిన మాణిక్యం, స్వాతంత్ర్య సమరయోధుడు దాశరథిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ సోయి ఏమాత్రం లేని ప్రభుత్వం తెలంగాణను పాలిస్తుండటం విచారకరమన్నారు. శుక్రవారం దాశరథిని నిర్బంధించిన ఖిల్లా రామాలయాన్ని ఆమె సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దాశరథి శత జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని రేపటి తరాలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తాను పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయినా దున్నపోతు మీద వానపడ్డట్టుగా ప్రభుత్వం తీరు ఉందన్నారు. జులై 22న దాశరథి శత జయంతి ఉందని, ఈ రోజు నుంచి ఆయన జయంతి రోజు వరకైనా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. దాశరథి శత జయంతి ఉత్సవాలపై ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ ప్రకటిస్తుందో జూలై మొదటి వారం వరకు వేచి చూస్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే జులై 21, 22 తేదీల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, ఉద్యమకారులను పిలిచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శత జయంతి సందర్భంగా దాశరథి గారిని ప్రభుత్వం గౌరవిస్తేనే బాగుంటుందని, తాము మరోసారి ఇదే డిమాండ్ ను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు. చరిత్ర హీనులుగా మిగల వద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నానని అన్నారు. ఇదిలా ఉండగా వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయలేదని, రైతుల అవస్థలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం రేషన్ షాపుల్లో బియ్యం కోసం ప్రజలు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రేషన్ షాపుల్లో పేదలు పడుతోన్న ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. దాశరథి నిజాం రాజ్యంలో జరుగుతోన్న అకృత్యాలను ఎండగడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని, తన కలం ద్వారా ప్రజలను జాగృతం చేసిన గొప్ప మనిషి అని గుర్తు చేశారు. వట్టికోట అళ్వార్ స్వామి, దాశరథిని ఒకే బరాక్ లో బంధిస్తే "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని దాశరథి ఇదే ఖిల్లా రామాలయం జైలు నుంచి నినదించారని గుర్తు చేశారు. ఆ రోజు ఉద్యమ ఆకాంక్షను రగిల్చిన ఈ ప్రాంతాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దడానికి ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని, ఎమ్మెల్సీ గా తన నిధులు రూ.40 లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాశరథి శత జయంతిని గొప్పగా నిర్వహించాలని పలుమార్లు కోరానని, ఆయన తెలంగాణ వారసత్వ సంపద అని, ఆయన పోరాట పటిమను, రచనలను గుర్తు చేసుకోవాలని శాసన మండలిలో పదే పదే చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దున్నపోతు మీద వానపడ్డట్టుగా ఈ ప్రభుత్వం తీరు ఉన్నదన్నారు. బిరుదురాజు రామరాజు శత జయంతిని కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నిజామాబాద్ జిల్లాకు దాశరథితో ప్రత్యేక అనుబంధం ఉందని, ఆయనను విస్మరిస్తోన్న ఈ ప్రభుత్వం తీరు తమను కలచి వేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హరిత రచయితల సంఘం అధ్యక్షుడు గణపురం దేవేందర్, జిల్లా జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చీటింగ్ కేసు నమోదు చేయాలి

**ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**పిడిఎస్యు ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో శ్రీ చైతన్య విద్యాసంస్థలు సీబీఎస్ఈ అనుమతులు లేకుండా బిల్డింగ్, ఫ్యాకల్టీ ఇతర సౌకర్యాలు లేకుండా తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ అడ్మిషన్స్ తీసుకున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై 420 చీటింగ్ కేసు నమోదు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారికి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఎటువంటి అనుమతులు స్కూలే లేకుండా వందల సంఖ్యలో ఇప్పటివరకు అడ్మిషన్లు తీసుకున్నారని, కొందరి రాజకీయ నాయకులు అండదండలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే చీటింగ్ కేసు నమోదు చేసి స్కూల్ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయలు విచ్చలవిడిగా విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారని కావున ఫీజులను నియంత్రించడానికి ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. విద్య హక్కు చట్టం కూడా జిల్లాలో ఎక్కడ కూడా అమలు చేయడం లేదని పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇచ్చే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులు మనోజ్, రవి, సురేష్, పవన్ తదితదిరులు పాల్గొన్నారు.

# మంగళ్ పహాడ్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు... రైతులకు అవగాహన...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం,రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ...రైతులు పురుగుల మందుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పొలంలో ఎకరాకు 5-6 లింగాకర్షక బుట్టలను, 20 పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలను అమర్చు కోవాలని తెలిపారు. పురుగు ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులను వాడాలని ఆమె చెప్పారు. అలాగే, పంట సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి అవసరం మేరకు మాత్రమే నత్రజని ఎరువులను వేసుకోవాలని సూచించారు. రైతులు పంటను చీడపీడల నుండి రక్షించుకోవడానికి కేవలం రసాయన మందులను విచక్షణారహితంగా పిచికారి చేయకుండా,సమగ్ర సస్య రక్షణ చర్యలను పాటించాలని అన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పన మాట్లాడుతూ... వ్యవసాయ పరికరాలను విరివిగా ఉపయోగించుకోవాలని సూచించారు. పంటకు అవసరమైన మేరకు మాత్రమే సాగు నీరు అందించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. అధిక రసాయనాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ఆమె వివరించారు. అనంతరం ఏఓ సిద్ధి రామేశ్వర్ మాట్లాడుతూ... రైతులు తప్పనిసరిగా వేసవి దుక్కులు చేసుకోవాలని, జనుము, జీలుగు వంటి పంటలను వరి పంటకు ముందు సాగు చేయాలని సూచించారు. విత్తనాలను, మందులను కొన్న తర్వాత వాటికి సంబంధించిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచు కోవాలని తెలిపారు. అదేవిధంగా, ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతులు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం రైతులను మరింత సుస్థిరమైన,లాభదాయకమైన వ్యవసాయ పద్ధతుల వైపు నడిపించేందుకు అవసరమైన జ్ఞానం,సాధనాలను అందించే లక్ష్యంతో నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించండి



**ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ కార్యదర్శి రఘురాం**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మంచినీటి సౌకర్యం, యూనిఫామ్స్, విద్యార్థులకు సరిపడా బాల, బాలికలకు బాత్రూమ్స్, క్లాస్ రూమ్ లో ఫ్యాన్, స్థితుల వ్యవస్థలో ఉన్న పాఠశాలకు నూతన భవనం నిర్మించి అదే విధంగా మరమ్మత్తులు చేయించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, నాయకులు మహేష్ పాల్గొన్నారు.

# 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్

**నాన్ బెయిల్ వారెంట్ ఉన్నా తిరుగుతున్న నేరస్థుని పట్టుకున్న సి.సి.ఎస్ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

24 వివిధ కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఉన్నా తిరుగుతున్న నేరస్థున్ని నిజామాబాద్ సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగు తున్న బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బాబు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్ కు చెందిన వాడు. ఇతను నాన్ బెయిల్ వారెంట్స్ ఇష్యూ అయినా కానీ ఇప్పటికీ పోలీసులకు చిక్కకుండా నేరాలు చేస్తూ తిరుగుతున్నారు. ఇతని కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేదు. ఇతనిపై ఇప్పటి వరకు 24 వారెంట్లు నమోదయినట్లు తెలిపారు. అయితే ఈ నేరస్తుడు నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యకు సమాచారం రాగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు చాకచక్యముగా పట్టుకొని కామారెడ్డి పోలీసు వారికి అప్పగించారు. ఈ నేరస్తున్ని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి, సిసిఎస్ సీ.ఐ సురేష్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. నేరస్తున్ని చాకచక్యంగా పట్టుకున్నందుకు గాను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సిసిఎస్ సిబ్బందిని అభినందించారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినికి సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థిని వెన్నెల నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ సురేందర్ మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు నెరవేరుస్తున్నాయని అన్నారు. ఈ పరీక్షల్లో వెన్నెల తన ప్రతిభను చూపడం ఎంతో గర్వించదగిన విషయమని,ఆమెకు ప్రత్యేక శిక్షణ అందించిన గణిత ఉపాధ్యాయులు సాయిలుని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ...ఉన్నతమైన చదువులు చదివి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కింద సంవత్సరానికి రూ. 12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ. 48,000 వస్తాయని,ఈఆర్థిక వనరులను కేవలం చదువుకు మాత్రమే వినియోగించు కోవాలని ఆయన వెన్నెలకు సూచించారు. వెన్నెల సాధించిన ఈ విజయం మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని,భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పాఠశాల సిబ్బంది కోరుకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# పదవి విరమణ పొందిన హెూంగార్డు శ్రీనివాసుకు ఘనంగా వీడ్కోలు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ హెూమ్ గార్డ్ వింగ్ లో విధులు నిర్వర్తించిన బి. శ్రీనివాసు (211) కు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీస్ శాఖలో హెూమ్ గార్డ్ గా 32 సంవత్సరాలు సేవలందించిన శ్రీనివాసు ఈనెల 6న తన సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. ఈ పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని వత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంటుకు చేసిన సేవలు ఎంతో ఘణనీయమని అన్నారు. పదవి విరమణ అనంతరం మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేట్ (జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (సి.ఎ.ఆర్) కె. రామచంద్ర రావు, సతీష్ (హెూంగార్డ్స్), శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్) వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

"మొదటి పేజీ తరువాయి"

వ్యాపారాలు, కాంట్రాక్టులు చేయాలనుకుంటే ఎమ్మెల్యేలు కావాల్సిన అవసరం లేదని.. ప్రజల గొంతుకై శాసనసభలో మాట్లాడి వారి అవసరాలను తీర్చి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పెంచేలా పని చేయాలని సూచించారు. కృష్ణా నది ఒడ్డున ఉన్న పాలమూరు బిడ్డలు ఆ నీళ్లను వారి భూముల్లో పారించుకు నేందుకు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నారని చెప్పారు. కానీ, పదేండ్లలో గత పాలకులు ఒక్క ఎకరాకూ సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు.

ఏ పథకాన్నీ రద్దు చేయలేదు : మంత్రి జూపల్లి కృష్ణారావు

గత ప్రభుత్వం చేపట్టిన ఏ సంక్షేమ పథకాన్నీ రద్దు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో కొత్త పథకాలు కూడా అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ రాదని ప్రచారం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17మాసాల్లో నిరాటంకంగా కరెంట్ సరఫరా చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి రూ.65 వేల కోట్ల అప్పులు ఉండేవని, 65 సంవత్సరాలలో 22 మంది ముఖమంత్రులు ఉమ్మడి రాష్ట్రంలో పాలించారని, 80 పైసల వడ్డీ చొప్పున నెలకు రూ.600 కోట్ల వడ్డీ చెల్లించారని వివరించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025
4

# బియ్యం కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు

### రేషన్ షాప్ ల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రేషన్ షాప్ ల వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్ డిమాండ్ చేశారు. రేషన్ షాప్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా బియ్యం 3 నెలలకు సరిపడా పంపిణీ చేయడంతో పేదలు కూలి మానుకొని రోజుల తరబడి రేషన్ షాపుల దగ్గర పడిగాపులు పడుతున్నారన్నారు. ప్రధానంగా ఒక్కొక్కరికి సర్వర్ ప్రాబ్లంతో గంటల తరబడి సమయం పడుతుందని, దీనికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ 6 సార్లు ఫింగర్ ప్రింట్స్ అన్నారు.వాటికి సమయం ఎక్కువ పడుతుందని, ప్రజలు గంటల తరబడి ఎదురుచూసిన చివరకు అందరికీ దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సందర్భాలలో ఆన్లైన్ పనిచేయకపోవడం ఫలితంగా క్యూ లైన్లు పెరుగుతూ నా పిల్లలను వృద్ధులను గంటల తరబడి నిలబడడంతో రేషన్ షాపు వద్ద ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో అస్వస్థతకు ఈ ఇబ్బందులు పోవాలంటే మూడు నెలలవి ఒకేసారి ఫింగర్ ప్రింట్ తీసుకొని రేషన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు రెక్కాడితే తప్ప డొక్కా నిండని పరిస్థితి ఉంది రోజుల తరబడి ఉండాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీరితో పాటు రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫింగర్ ప్రింట్స్ వల్ల ఒక్కొక్కరూ ఆరుసార్లు పెట్టాలంటే సర్వర్ డౌన్ ఉంటుందన్నారు. ఉదయం 5 గంటల నుంచి రేషన్ షాప్ ల వద్ద క్యూలు కట్టి జనాలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఈ నెల చివరి వరకు రేషన్ ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమేష్, గంగాధర్, హైమద్, నిర్మల, షాజహా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన నాయకులు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 18 వ వార్డు శ్రీనివాస కాలనీలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు .శుక్రవారం పట్టణంలోని 13,22,3,4,6 వార్డులలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్దిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి, హరికాంత్ చారి, 18వ వార్డ్ ఇంచార్జ్ చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న, రమణ నరసరాజు నాగ మురళి సతీష్ ,సాకేత్,బద్దరావు,వెంకట్,బాబు,బాపయ్య,వార్డ్ అధికారి మాధారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో చేర్పించండి

### మండల విద్యాశాఖ అధికారి సేవులా




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఉచితంగా విద్యను అందించే ప్రభుత్వ బడులలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి సేవులా అన్నారు.సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బడిబాట ఘనంగా ప్రారంభమైంది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ పెద్దల సహకారంతో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పాల్సిందిగా కోరుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాల గురించి తెలియజేశారు. బడిబాటలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి సేవుల బడిబాడకు సంబంధించిన కరపత్రాన్ని గ్రామస్తులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొంది సమర్థవంతులైన ఉపాధ్యాయులు బోధిస్తారని, విద్యార్థులకు ఎటువంటి కష్టం కలగకుండా మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందజేస్తున్నామని ఈ సంవత్సరం నుంచి పాఠశాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలియజేశారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు కాకుండా ప్రభుత్వ బడులలోని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదేశ్, నాగేశ్, రమేశ్, రాజు ఉపాధ్యాయులు సుజాత, శ్రీలత, అనిత, స్వరూపా రాణి, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో చెరువు శిఖం భూమి కబ్జా...

## సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని చెరువు శిఖం భూమి సుమారు 20 ఎకరాలు అన్యాక్రాంతమై కబ్జాకు గురైందని గ్రామస్తులు బోధన్ సబ్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు.రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన బొమ్మిడ లక్ష్మారెడ్డి అనే వ్యక్తి ఈభూమిని గత 15 సంవత్సరాలుగా కబ్జా చేసి వ్యవసాయం చేసుకుంటున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.గతంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు,అలాగే బోధన్ ఆర్‌డిఓకు కూడా బ్రాహ్మణపల్లి గ్రామస్తులు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని, శిఖం భూమిని కాపాడాలని బోధన్ సబ్కలెక్టర్ ను కోరారు. చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవడం వల్ల చెరువు సామర్థ్యం తగ్గిపోవడమే కాకుండా, భూగర్భ జలాలపైనా తీవ్ర ప్రభావం పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి,తక్షణమే విచారణ జరిపి,కబ్జాకు గురైన శిఖం భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని బ్రాహ్మణపల్లి గ్రామస్తులు కోరారు.

## ఎడపల్లిలో యువకుడు మిస్సింగ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓయువకుడు అదృశ్యమైన ఘటన చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సాయికుమార్ (27) అనే యువకుడు గత సంవత్సర కాలంగా సరైన ఉద్యోగం దొరకకపోవడంతో ఇంట్లోనే ఉంటున్నాడని, ఈ విషయమై తీవ్రంగా కుమిలిపోతున్నాడని ఆయన భార్య ఆద్రిక తెలిపారు. గత నెల 4న మధ్యాహ్నం సమయంలో సాయికుమార్ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయారని, అప్పటి నుండి తిరిగి రాలేదని ఆద్రిక తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ మహిళ శుక్రవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన భర్త గట్టుపల్లి సాయికుమార్ (27) అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్సై వంశీ కృష్ణారెడ్డి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఎడపల్లి మండలంలో ప్రారంభమైన బడిబాట...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం ఎడపల్లి మండలంలో శుక్రవారం ప్రారంభమైంది. ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సహకారంతో గ్రామ సభలు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యత అనే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. తమ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం, ఉచితస్కూల్ యూనిఫామ్‌లు అందిస్తున్నారని వారు వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు 100% ఉత్తీర్ణతను సాధిస్తున్నాయని, ఇది ప్రభుత్వ పాఠశాలలకే దక్కిన ఘనత అని స్పష్టం చేశారు. . జూన్ 6న ప్రారంభమైన ఈ బడిబాట కార్యక్రమం జూన్ 19 వరకు కొనసాగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా, పాఠశాల-సమాజం మధ్య సంబంధాలను



బలోపేతం చేయడం, సమానమైన, నాణ్యమైన విద్యను అందించడం ఈకార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సెక్రటరీలు, తల్లిదండ్రులు,ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## "మానవత్వంతో పనిచేద్దాం.. చేయూతనిచ్చే సేవై నిలుద్దాం"

### ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానవత్వంతో పనిచేస్తూ చేయూతనిచ్చే సేవై నిలుద్దామని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు పిలుపునిచ్చారు.అభాగ్యులను ఆదుకుంటు అన్నదానం నిర్వహిస్తు విధివంచితులకు సపర్య సేవలు చేసి అండగా నిలిస్తు, అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహిస్తు 15 ఏళ్లుగా సేవలందిస్తుందని ఈ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన అన్నారు. నగరంలోని ఇందూరు యువత కార్యాలయంలో ఆ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ముందుగా కార్యవర్గానికి తెలియపరిచి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సంస్థ ఉన్నతికి, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే దిశగా కొత్త కార్యవర్గం కృషి చేస్తుందిని తెలిపారు. సమాజసేవలో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునే ఉందన్నారు.మనిషిగా మరో మనిషి బాధను అర్థం చేసుకుని అండగా నిలవడమే నిజమైన మానవత్వమని తెలిపారు. అనంతరం వివిధ మండలాల్లో ఇందూరు యువతకు సంబంధించన వాలంటిర్లను, సంస్థకు సహహకరిస్తున్న వారిని కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.నూతన కార్యవర్గం ఇదే...అధ్యక్షుడుగా



మద్దుకూరి సాయిబాబు,ఉపాధ్యక్షులు జి. ఆర్. సుజాత, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్, సంయుక్త కార్యదర్శిగా రాజేష్ శర్మ, కోశాధికారిగా జయదేవ్ వ్యాస్, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ గా యం. వి. సుజాతా రెడ్డి, మద్ది గంగాధర్, ఐలేని సంతోష్ రెడ్డి ఉన్నారు.

## ఎడపల్లి మండలంలో నాలుగు రోజుల్లో 92 దరఖాస్తులు..

### ఇంచార్జి తహసీల్దార్ దత్తాత్రి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఎడపల్లి మండలంలో మూడురోజుల్లో 92 దరఖాస్తులు వచ్చాయని ఎడపల్లి మండల ఇంచార్జి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని ఎడపల్లి ఇంచార్జి తహసీల్దార్ దత్తత్రి పేర్కొన్నారు.శుక్రవారం ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామంలో కొనసాగిన రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ దత్తత్రి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దర ఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల 16వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.శుక్రవారం మంగల్ పహాడ్ లో రైతుల నుండి 33దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,నాలుగురోజుల్లో 92దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనూష, ఆర్ఐ జయప్రకాశ్,జీపీ సెక్రటరీ రాంరెడ్డి, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా గుడు గుట్ల అనిల్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షుల ుగా గుడుగుట్ల అనిల్ కుమార్ ను నియమించారు. బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు నాపై నమ్మకంతో ఉపాధ్యక్షుడు పదవి ఇచ్చి నందుకు ధన్య వాదాలు తెలుపుతూ బాన్సువాడ బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి ధన్య వాదాలు తెలుపుతూ సదా మీ సేవలో బిజెపి పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం అభివృద్ధికి కృషి చేస్తానని గుడుగుట్ల అనిల్ కుమార్ బాన్సువాడ బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ధన్యవాదాలు తెలుపుతూ అన్నారు.

## 11సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకరం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కార్యశాల కార్యక్రమం మండల అధ్యక్షులు శ్రీమతి మమత రాజేశ్వర్ అధ్యక్షతన, మామిడిపల్లి గ్రామం వంజర సంఘంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి హజరయ్యారు,ఈ సందర్భముగా బూత్ అధ్యక్షులకు మరియు సీనియర్ నాయకులకు, దిశ నిర్దేశం చేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ...బీజేపీ పార్టీ ఓటు కోసం కాకుండా దేశం కోసం ఆలోచన చేస్తుందిఅని, కలిసి ఉండటం వలన స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం పక్కఅని,సీనియర్లు రాజకీయ మెళుకువలు చెప్పాలని అన్నారు.ఈకార్యక్రమంలో మాక్లూరు మండల ప్రభారీ, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్ మరియు బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోనే సంతోష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొత్తూరు గంగాధర్, బీజేపీ సీనియర్ నాయకులు,బూత్ నాయకులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మంచినీరు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని మహమ్మద్ ఖాసిం బస్తీ చౌరస్తాలో సింగరేణికి సంబంధించిన మంచినీరు వాటర్ పైప్ లైన్ రంధ్రాలు పడి, నీరు వృధాగా పోతుందని, వెంటనే తాగునీటి పైపులైన్ కు మరమ్మతులు నిర్వహించి, నీరు వృధా పోకుండా చూడాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(టిఎస్టియుసి) ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరాం సింగ్ శుక్రవారం ప్రకటనలో కోరారు. సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు వెచ్చించి, బెల్లంపల్లి ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారని, పైప్ లైన్లు పగిలి, నీరు వృధాగా పోతున్న బెల్లంపల్లి సివిల్ విభాగం అధి కారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు, ఏరియా జిఎం స్పందించి, మంచినీటి పైపులైన్లకు మరమ్మతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిఎస్టియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గద్దల నారాయణ, ఓ జీవరత్నం, ముళ్ళు మల్లయ్య, గోపాల్, సత్యనారాయణ, ఎండి పాషా, మహేష్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025


# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం నర్వాయిపేట, జెండా వెంకటాపూర్ గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహశీల్దార్ మహేందర్, నాయబ్ తహశీల్దార్ ప్రకాష్ లతో కలిసి సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 20 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అటవీ భూములలో సాగు కొరకు షెడ్యూల్డ్ తెగల వారు చేసుకున్న దరఖాస్తులను అటవీ కమిటీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని, గిరిజనులు సాగు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల నుండి నర్వాయిపేట వరకు ఆర్టిసి బస్సు నడిపించాలని గ్రామస్తుల అభ్యర్థన మేరకు బస్సు రవాణాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని, నూతన రేషన్ కార్డు కొరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవడంతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో దాదాపు కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని మైలారం గ్రామంలోని 3221007 నంబర్ గల చౌకధరల దుకాణాన్ని సందర్శించి రేషన్ సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి సంపాదకుడు రెహమాన్ పై అక్రమ కేసును ఎత్తివేయాలి

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆద్వర్యంలో నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జోగులంబా జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా, ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్ రెడ్డి లు డిమాండ్ చేశారు. రెహమాన్ పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సత్యం, సంపత్ రెడ్డి లు మాట్లాడుతూ, పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి, సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజెయు కౌన్సిల్ సభ్యుడు కాచం సతీష్,కోశాధికారి కె వంశీ కృష్ణ , సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు ,నాయకులు డబ్బేటి తిరుపతి , ఉదయ్ కుమార్,బిరుదులు దేవరాజ్,సాక్షి రాజేష్ ,ఆవుల శ్రీధర్, కలువల శ్రీనివాస్,సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ ,జనంసాక్షి రిపోర్టర్లు నరేందర్‌గౌడ్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూమి హక్కుల సమస్యలు పరిష్కరించడానికే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, నాయబ్ తహశీల్దార్ బి సంతోష్ లు తెలిపారు. మండలంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాపూర్,మామిడిగట్టు గ్రామ పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు రైతులు ఎవరైనా భూమి హక్కుల విషయంలో బాధపడుతుంటే ఆధా రాలతో కూడిన దరఖాస్తులు అందజేస్తే, అవసరమైన చర్యలు తీసుకుంటూ,ప్రభుత్వం మార్గ దర్శకాల ప్రకారం అర్హులకు భూమిపై పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ అవ కాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆర్ గణ పతి, ఏఈఓ లు కనకరాజు, తిరుపతి, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్, వెంకట సాయి, కిరణ్ ,ఎఫ్టి ఎస్ జ్యోతి,రికార్డు అసిస్టెంట్లు బంటు శ్రీనివాస్,చందు,శ్రీకాంత్, ఎంపీఎస్ఓ రోహిత్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వివేక్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి - సరోజ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్లో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి, నర్సింగ్ లు మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలోనే కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి, నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు. వివేక్, సరోజ పుణ్య దంపతులు మరిన్ని వివాహ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటూ, కలకాలం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనపై కార్యవర్గ సమావేశం

## ముఖ్యఅతిథి బాణాల లక్ష్మారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల పాలనపై మండల కార్యవర్గ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి పాల్గొనీ గాంధారి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సాయిబాబా, జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వాడి శ్రీకాంత్, మండల అధ్యక్షులు మధుసూదన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, టౌన్ ప్రెసెంట్ గంగి రమేష్, మాణిక్ రావు, గోవర్ధన్, సుధాకర్, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు మందులను అందుబాటులో ఉంచాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బీపీ, షుగర్ మందులను ఏరియా ఆసుపత్రితో పాటు డిస్పెన్సరీ లలో సైతం అందుబాటులో ఉంచాలని సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఏరియాలోని ఏరియా ఆసుపత్రిలో, కొన్ని డిస్పెన్సరీ లలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రతినెల ఇచ్చే బీపీ, షుగర్, గుండె, లివర్ తదితర వ్యాధులకు సంబంధించి మందులను సకాలంలో ఆసుపత్రి సిబ్బంది ఇవ్వకపోవడంతో సింగరేణి విశ్రాంతి కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అతి తక్కువ పెన్షన్ పొందుతున్న వారు ప్రతి నెల బయట మెడికల్ షాప్ లలో వందలాది రూపాయలు ఖర్చు చేసి, మందులు కొనుక్కోలేక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సిఎండి బలరాం నాయక్, సీఎంఓ కిరణ్ రాజు లు స్పందించి, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి రాం రెడ్డి, అడిచర్ల రాజేశం, చారి, పర్వతాల యాదవ్, రామస్వామి లు పాల్గొన్నారు.

# అకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని అకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి మాట్లాడుతూ, మన బడి మన బాధ్యత అనే నినాదంతో ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్చి, ప్రభుత్వ బడిని కాపాడుకోవాలని గ్రామ ప్రజలకను కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి, పిల్లలను చేర్పించుటలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె జ్యోతి, ఎ సునీల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, అంగన్వాడి టీచర్లు పద్మ , సత్యమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు

## మండల విద్యాధికారి దత్తుమూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని మండల విద్యాధికారి దత్తు మూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పొన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కల్పిస్తున్న సౌకర్యాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం మండల విద్యాధికారి దత్తు మూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు ఏక రూప దుస్తులు, మధ్యాహ్న భోజనం సైతం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం జరుగుతుందని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పదిమంది నూతన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు పి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి హరీష్, అంగన్వాడి టీచర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్రావును పరామర్శించిన జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని శుక్రవారం నాడు హైదరాబాద్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు.ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# కోలిండియా మాదిరిగా టిఏ, డిఏ లు చెల్లించాలి



ఫైనాన్స్, పర్సనల్ ఉద్యోగులకు గతంలో లాగా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో పనిచేస్తున్న ఎన్సిడబ్ల్యూఏ కార్మికులకు ట్రాన్స్పోర్ట్, డియర్ నెస్ అలవెన్స్(టిఏ, డిఏ) లు సవరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో విభాగం హెచ్ఓడి మురళీధర్ కు యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా దీనికి సంబంధించిన కాపీని శుక్రవారం కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో సింగరేణి సిఎండి ఎన్ బలరాం, జీఎం పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం లు అందుబాటులో లేని కారణంగా కార్యాలయంలో పత్రిని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ, 11వ వేతన ఒప్పందం జరిగి నాలుగు సంవత్సరాలు గడిచిన ఎప్పటి వరకు టిఏ, డిఏ ఇతర అలవెన్సులు సవరించలేదని, ఇందుకు సంబంధించి కోల్ ఇండియాలో పెరిగిన అలవెన్స్ లు సవరించి, అమలు చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో మాత్రం ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు నష్టపోతున్నారన్నారు. కంపెనీ పనుల మీద 32 కిలోమీటర్లు దాటితే టిఏ, డిఏ అలవెన్స్ చెల్లించాలని, గతంలో ఇచ్చిన విధంగా ఫైనాన్స్, పర్సనల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగులకు గత సంవత్సరం నుండి ఆపిన హానరోరియం తిరిగి పేమెంట్ చెల్లించాలని కోరారు. ట్రాన్స్పోర్ట్ రూల్స్ 2012 ప్రకారం కోల్ ఇండియా లో ట్రాన్స్పోర్ట్ డియర్నెస్ అలవెన్స్ 650 రూపాయలు నుండి, బస అలవెన్స్ ఒక వెయ్యి నుండి రెండు వేల రూపాయలకు సవరించి, చెల్లింపు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు వై వెంకటేశ్వరరావు, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో సెక్షన్ 12(1)() ప్రకారం 25% ఉచిత సీట్ల అమలుకు పిటిషన్ ఇవ్వడం జరిగింది 2025%-%26 విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఖచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి.పౌర హక్కుల కోసం పని చేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సి సి ఆర్) - కామారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యా అధికారి కి వినతి పత్రం సమర్పించింది.ఈ వినతి పత్రంలో, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25% సీట్లు ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఇవ్వాలని, సెక్షన్ 12(1)(సి) ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అమలు లోపాలు, రీయింబ ర్స్మెంట్ జాప్యం, సమాచారం లోపం వంటి అంశాలపై సి సి ఆర్ లోతుగా చర్చించింది.సి సి ఆర్ ప్రతినిధులు 7 ముఖ్యమైన ప్రతి పాదనలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. ఈ చర్యలు విద్యా సమానత్వాన్ని సాధించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ పిటిషన్ కోసం పనిచేసిన సి సి ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుమార్ మంచికట్ల గారు, సిసిఆర్ మిషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు కేంద్ర కమిటీ సభ్యులు అశోక్ కాకర్ల గారి ఆధ్వర్యంలో కామరెడ్డి జిల్లాలకు చెందిన ప్రతినిధులు - జోనల్ సెక్రటరీ కరీమోద్దీన్, జిల్లా కార్యదర్శి బూర్ల శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కర్, మీర్జాపురం రామకృష్ణ, సాయన్న తదితరులు పాల్గొనటం జరిగింది....ఈ కార్యక్రమంలో విద్యా వేత్తలు, యువనాయకులు పాల్గొని, ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. పేద విద్యార్థులకు ఇది ఒక ఆశల కిరణంగా నిలుస్తుంది.

## ఘనంగా ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సరోజ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలచెట్టు ప్రాంతంలో, పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ తరుణంలోనే హనుమాన్ దేవాలయం సమీపంలో మహిళా ప్రాణాపాయ స్థితిలో పడిపోగా, వెంటనే ఆమెను 108 అంబులెన్స్ లో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి, మానవత్వం చాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, ఎండి పాషా, ఆలం శంకర్, కదలి శ్రీనివాస్ రావు, గుడ్ల శ్రీనివాస్, బూడిద శంకర్, జమల్పూరి నర్సోజి, తాడగోని కనకయ్య, కొలుగూరి విజయ్ కుమార్, తాటికొండ లూథర్, బేర వేణుగోపాల్ రావు, రెడ్డి ఐల్లయ్య, బాకం రాజు లు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

### ప్రిన్సిపాల్ శోభారాణి.

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సదాశివనగర్ మండలంలోని మర్కల్ క్రాస్ రోడ్ వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియట్(10o2) పరీక్ష 2025లో ఉత్తీర్ణత పొంది ఉండాలి.కళాశాలలో బిఏ లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బి. కాం లో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, బి.ఎస్సీలో ఎం.పి.సి, ఎం.పి.సి.ఎస్, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.బి.జె డ్.సి, బి. జెడ్.సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో (అటెస్టెడ్), అదేవిధంగా జనవరి 1,2025 తర్వాత తహసీల్దార్చే పొందిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రంలు, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి 23 జూన్ 2025 సాయంత్రం 4 గంటల లోగా కళాశాలలో అందజేయాలన్నారు. అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రోస్టర్ ప్రకారమే పదోన్నతులు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలో అన్ని పదోన్నతులు రోస్టర్ ప్రకారమే నిర్వహిస్తున్నారని జనరల్ మేనేజర్ చీఫ్ లైసన్ అధికారి ఎస్టీ ఎస్ ఇల్లందు వి కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం ఎస్టీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు ఏరియా జిఎం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్, జనరల్ మేనేజర్ చీఫ్ లైసన్ అధికారి ఎస్టీ ఎస్ ఇల్లందు వి కృష్ణయ్య కు పుష్పగుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం చీఫ్ లైసన్ అధికారి వి కృష్ణయ్య, ఎస్టీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు పదోన్నతుల ఎస్టీ రోస్టర్ రికార్డులను తనిఖీ చేసి, అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ తో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా డివైఎస్ఈ, లైసన్ అధికారి జి బాబు, ఎస్టి సంఘం అధ్యక్షుడు ఏ భాస్కరరావు (ఎన్విరాన్మెంట్ కార్పొరేట్), ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు (కే ఓసిపి, ఇల్లందు) వర్కింగ్ ప్రెసిడెంట్ డి పంతులు (ఎస్టిపిపి), ఏరియా డివైపిఎం సత్య బోస్, ఏరియా ఎస్టీ కమిటీ సభ్యులు, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు లు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతుల ఖాతాలలో రూ.345 కోట్ల జమ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 29 వేల 645 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 98 వేల 307 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 345 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్ లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్ లో లక్షా 98 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్ లో 78శాతం అంటే 53 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగించడం జరిగిందని తెలిపారు.

## సైబర్ కేటగాళ్ల బారినపడి మోసపోయిన సాఫ్ట్వేర్ ఉద్యోగి






టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సైబర్ నేరగాళ్లు బారిన పడి పట్టణానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగిని డబ్బులు పోగొట్టుకున్న సంఘ టన పట్టణంలో చోటు చేసుకుంది. శుక్రవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణానికి చెందిన యువతి టిసిఎస్లో సాఫ్ట్వేర్ ఉద్యోగినిగా పనిచేస్తుంది. గత కొంత కాలం నుంచి సెలవుల్లో ఇంట్లో ఉండగా వర్క్ ఫ్రం హోం ఆన్లైన్ జాబ్ గురించి చూస్తూ ఉండగా, సోషల్ మీడియా ప్లాట్ఫారం ద్వారా పరిచయమైన సైబర్ నేరస్తులు, ఆమెకు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చునని ఆశ చూపి, టాస్కులు డబ్బులు సంపాదించ వచ్చునని నమ్మించి, మొదటగా కొంత లాభం ఆశ చూపారు. అనంతరం ప్రీపెయిడ్ టాస్కుల పేరిట సైబర్ నేరస్తులు చేతిలో పడి మొత్తం 2,30,000 రూపాయలను బాధితురాలు పోగొట్టు కుంది. ఈ విషయంపై బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నామని తెలిపారు.

## తప్పిపోయిన పాపను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి నుండీ తప్పిపోయిన పాపం ను పట్టణ బ్లూ కోర్ట్ పోలీసులు తిరిగి ఆమె తల్లిదండ్రులకు చెంతకు చేర్చారు. పట్టణంలోని మార్కెట్ సీఎస్ఐ సమీపంలో నివాసం ఉంటున్న పచ్చిక రాజు, జమున ల మూడు సంవత్సరాల కుమార్తె ఆరాధ్య, శుక్రవారం పాప అమ్మగారు ఇంట్లో పని చేసుకుంటూ ఉండగా, పాప ఇంటి ముందర ఆడుకుంటూ, తప్పిపోయి, మార్కెట్ లోని సాయిబాబా గుడి వద్దకు చేరుకుంది. పాపను గమనించిన స్థానికులు, పాప వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ వివరాలు తెలియకపోవడంతో డయల్ 100 కు ఫోన్ చేసి, పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పట్టణ బ్లూ కోల్ట్ పోలీస్ కానిస్టేబుల్ లు చిరంజీవి, శ్రీనివాస్ లు పాప తల్లిదండ్రుల గురించి చుట్టుపక్కల ప్రాంతంలో విచారణ చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆదేశాల మేరకు పాప ఫోటోను సోషల్ మీడియాలో, స్థానిక వాట్సప్ గ్రూపులలో షేర్ చేయగా, పాప తల్లిదండ్రులు విషయం తెలుసుకొని, పోలీస్ స్టేషన్ కు రావడంతో ఆరాధ్య ను సురక్షితంగా పాప తల్లిదండ్రులకు అందజేశారు. మూడు సంవత్సరాల చిన్నారి ఆరాధ్యను క్షేమంగా ఆమె తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీస్ సిబ్బంది సేవలను ప్రజలు కొనియాడారు.

## నేరల్ తాండ లో"ఆపరేషన్ సింధూర్" వీరుడికి ఘనంగా సన్మానం





టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

"ఆపరేషన్ సింధూర్"లో వీరోచితంగా పోరాడిన లబనా జాతి ముద్దుబిడ్డ, నేరల్ తాండా వాసి బస్సి సాక్కి నేడు తన స్వగ్రామానికి తిరిగి రావడంతో గాంధారి మండలం అంతా హర్షం వ్యక్తం చేసింది. సాక్కి రాకతో రాష్ట్ర లబనా అధ్యక్షులు సహా జాతి ప్రముఖులు, యువత నూతన ఉత్సాహంతో ఉప్పొంగిపోయారు.సాక్కి వచ్చిన శుభవార్త తెలియగానే, లబనా రాష్ట్ర అధ్యక్షులు బస్సి తాన్ సింగ్ నాయక్ స్వయంగా నేరల్ తాండాకు విచ్చేసి, ఈ లబనా వీరుడిని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ..యువతకు స్ఫూర్తినిచ్చే దిశానిర్దేశం చేశారు."బస్సి సాక్కి లాంటి వీరుల త్యాగాలను మనం స్మరించు కోవాలి," అని ఆయన ఉద్ఘాటించారు. "మన లబనా యువత సాక్కి చూపిన ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలి. దేశం కోసం, మన జాతి గౌరవం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉండాలి."ముఖ్యంగా, లబనా జాతి ఎదుర్కొంటున్న రిజర్వేషన్ల పోరాటం గురించి ప్రస్తావిస్తూ, తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ,.."ప్రతి లబనా యువకుడు సాక్కి యువకిషోర్ బాటలో నడిచి, భవిష్యత్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రిజర్వేషన్ల కోసం ధైర్యంగా పోరాడాలి. మన హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడాలి," అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేరల్ తాండా గ్రామస్తులు, లబనా యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బస్సి సాక్కికి జై కొట్టారు.

## "గాంధారి హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డికి ఘనంగా వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి పోలీస్ స్టేషన్లో దశాబ్దాల పాటు ప్రజలకు సేవలందించి, తన నిబద్ధతతో గుర్తింపు పొందిన హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డికి ఘనంగా ఎస్. ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఇటీవల సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయిన ఆయనకు ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమక్షంలో ఆత్మీయ సన్మానం చేశారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రమణారెడ్డి చేసిన సేవలను ఎస్సై ఆంజనేయులు కొనియాడారు.పోలీస్ సిబ్బంది రమణారెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ,ఆయన చూపిన చొరవ, సమస్యల పరిష్కారంలో ఆయనకున్న అంకితభావాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగా రమణారెడ్డికి జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించారు.రమణారెడ్డి మాట్లాడుతూ,గాంధారి పోలీస్ స్టేషన్లో పనిచేసిన అనుభవం తన జీవితంలో మర్చిపోలేనిదని, సహకరించిన పోలీస్ సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

లింగంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్తడి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ రెండు లక్షల పదకొండు వేల రూపాయలు విరాళాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధూర్శెట్టి అశోక్, కోశాధికారి గుజ్జరి మారుతి, గౌరవ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఆలయ కార్యవర్గ సభ్యులు రాజారాం బాలయ్య, పోకల సాయిరాం, సుప్పాల నారాయణ, బైరయ్య, గుండ బాలకిషన్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త- సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూరు గ్రామంలో సదాశివనగర్ సీ ఎఫ్ ల్ (ఎస్ ఎస్ టి) స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై మరియు బ్యాంకింగ్ సేవలపై, సైబర్ మోసాలపై కళాకారులచే కలజాత ప్రోగ్రాం ద్వారా గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి కౌన్సిలర్లు రాజశేకర్, మోహన్, ప్రశాంత్ కళాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-06-2025)AMD_nelgiri main pages (13-02).qxd 6/7/2025 6:30 AM Page 7



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన : తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు తో కలిసి శంకుస్థాపన పనులను ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేశామని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా మంజూరు చేయలేక పోయింది అని ఎంతో మంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇండ్లు వచ్చేలా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుట్ల నర్సింహ,మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్పల నర్సింహ, గడ్డం శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుట్ల నర్సింహ,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,మంచాల దశరథ,నేరడి నర్సింహ, బొల్లెపల్లి భిక్షం,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జుబేర్,హౌసింగ్ ఏఈ పవన్,పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ నాయక్, కారోబర్ లోడే యాదయ్య,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందికి సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని రామకృష్ణాపురం, బస్వాపురం , అనంతసాగర్ , పందెల్లపల్లి రెవెన్యూ గ్రామాల చివరి రైతుల భూములకు సంబంధించి విద్యుత్ లైన్ లో లో వోల్టేజ్ సమస్య వలన రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ డీఈ నంబూరి రామారావు, విద్యుత్ శాఖ ఏఈ చావా శ్రీధర్ 60 మరియు 100 వోల్టేజ్ లు గల ట్రాన్స్ఫారములను మంజూరు చేసినారు. దీనికి కృతజ్ఞతలుగా రైతులు వారిని సన్మానించారు కార్యక్రమంలో కన్నెబోయిన సీతారామయ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విజవంతంగా ముగిసిన విద్యుత్ వినియోగదారులు సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించడమైనది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టిజిఎన్పిడిసిఎల్ చైర్పర్సన్.ఎన్.వి వేణుగోపాల చారి మాట్లాడుతూ రైతుల యొక్క విద్యుత్ సమస్యల గురించి తెలుసుకొని వారికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని కాలిపోయిన ట్రాన్స్ఫర్లు వెంటనే మార్చాలని విద్యుత్ మీటర్లు ఎటువంటి పొరపాట్లు ఉన్న సరి చేయాలని విద్యుత్ బిల్లులు సరి చేయాలని రైతులకు నిత్యం అందుబాటులో వారు తెలియజేశారు. రావినూతల, చొప్పట్లుపాలెం గ్రామాల రైతులు తమ పొలాల్లో 11 కె.వి విద్యుత్ లైన్లో సుబాబులు ఉన్నాయని గాలి దుమ్ము వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడు తుందని 11 కెవి లైన్ రోడ్డు పక్కకు మార్చాలని వారు కోరారు దీనిపై స్పందించిన అధికారులు 11 కెవికి ప్రత్యామ్నాయం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె.రమేష్, మెంబర్ ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్,ఇండిపెండెంట్ మెంబర్ ఎం. రామారావు, వైరా డివిజనల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు,వైరా ఏడిఈ. పి. కిరణ్ కుమార్, వైరా ఏఈ సుందర్ కుమార్,వైరా



రూరల్ ఏఈ సాయి కుమార్, బోనకల్ ఏఈ టి.మనోహర్, ఖమ్మం ఎస్ఎఓ శ్రీధర్ కోరారు. ఎస్-ఎల్ఐ, ఎల్ఐలు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్, అన్ మ్యాన్డ్ లు, ఇఆర్టి గ్రామాల రైతులు పాల్గొన్నారు

## 16వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రత్యేక కృషితో శుక్రవారం నాడు 16 వ వార్డ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అర్హులైన లబ్ధిదారులు పట్టాలు తీసుకున్న ఖుతిజా షేక్ జాఫర్ ఖాళీ స్థలం లో ఇంటి నిర్మాణం కొరకు ముగ్గు వేయించడం జరిగింది( ఇప్పటి వరకు 16 వ వార్డు లో 3వ లబ్ధిదారులు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నార్ల సురేష్ గుప్తా, వార్డు ఇంచార్జి నార్ల ఉదయ్, వార్డ్ ప్రత్యేక అధికారి కృష్ణ, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు 2 లక్షల 78, వేల 500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులనుఅంబటి వెంకటేశ్వరరావు , కంభం వీరభద్రం లబ్ధిదారులకు అందజేసినారు.చెక్కులను అందుకున్న లబ్ధిదారులు కంచర్ల మంగమ్మకు 60 వేల రూపాయలు, సేలం సునీతకు 26 వేల రూపాయలు ,దేవర వెంకట సాయి కు 17,500, కొండపల్లి మనో భార్గవి 15000 వేల రూపాయలు, గురిజాల స్కైలాబ్ కు 60 వేల రూపాయలు ,నెల్లూరు ప్రవల్లికకు 20000 వేల రూపాయలు, మందాలక్ష్మి కు 60 వేల రూపాయలు, వడ్డాణపు తిరుపతిరావుకు 20వేల రూపాయల చెక్కులను అందజేసినారు.ఈ కార్యక్రమంలోఆలస్యం బసవయ్య, రామాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగయ్య,ఎల్లంపల్లి చిన్న అప్పారావు,కాంగ్రెస్ నాయకులు గురజాల జయకుమార్,నెల్లూరు రమేష్,ముత్తినేని వెంకటేశ్వర్లు,ఆలస్యం శివ శంకర్,తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## బడిబాట

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలుమేరకు సిడిపిఓ , ఏసీడీపీఓ మరియు సూపర్వైజర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని జగన్నాధపురం గ్రామంలోని ప్రారంభం చేసారు.ఇందులో భాగంగా ఐదు సంవత్సరాలు (60 నెలలు) దాటిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించుటకు మరియు రెండున్నర సంవత్సరాలు (30 నెలలు) దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. బడి మానేసిన పిల్లలను కూడా పాఠశాలలో చేర్పించుటకు కృషి చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ, ఆయా యరమల పద్మ, తన్నీరు పుల్లారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహంలో పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నేరడ గ్రామంలో జరిగిన వనం నాగేష్ కుమారుడు నవీన్, ఆమడల వెంకటేష్ కుమార్తె నవ్య వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖర్జునరావు, సుమన్ టివి సీనియర్ జర్నలిస్ట్ దూసరి నేతాజీ ,సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు ,దస్తగిరి ,ఆది మహేష్, వెంకన్న ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాతర్ల పాడులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాతర్ల పాడు గ్రామంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇవ్వడం జరిగినది .జువిశెట్టి గోపీచంద్ 30000 వేలు, బొర్రా కొండయ్య 30000 వేలు, అమరబోయిన గంగారత్నం 24000 వేలు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ ప్రసాదరావు, గ్రామ శాఖ అధ్యక్షులు శేషగిరిరావు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ ,కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గుత్తా రామారావు, గరికపాటి కుటుంబరావు ,ఐతం ఆనందరావు, బత్తుల జానకి రామయ్య ,బత్తుల ప్రసాద్, నల్లబోతు వెంకటేశ్వర్లు, మద్దినేని నాగేశ్వరరావు, చింతల సుధాకర్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కోదండ రామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన రఘునాథ బట్టర్ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలం లోని తిప్పారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రోజు శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయాన్ని 2019లో శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు ఆలయ పనులు సాఫీగా జరుగుతున్నాయి. ఈ ఆలయానికి నేటితో దాదాపు 5 కోట్ల వరకు ఖర్చు అయ్యాయి. అయితే ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆదేశాల మేరకు కోదండ రామచంద్రస్వామి ఆలయాన్ని శ్రీ పరసార రఘునాథ బట్టర్ స్వామి రంగధామము ఆస్థాన ఆచార్యులు రాజమండ్రి శ్రీరంగనాథం శ్రీ రంగం ఆస్తానులు, దత్త వెంకటాచార్యులు ముచ్చింతల్ ఆశ్రమము వేద పండితులు శ్రీమన్ సంపత్ కుమార్ ఆచార్యులు వేద పండితులు ఆలయాన్ని సందర్శించి తగు సూచనలు ఇచ్చారు. మిగిలిన ఆలయ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులైన బిశన్ నాయక్, టీకారాం, గంగారాం, పెంటయ్య, మాధవరావు, న్యాల్ సింగ్, దేవిసింగ్ మరియు గ్రామ ప్రజలకు తగు సూచనలు ఇచ్చారు. 80 కుటుంబాలు ఉన్న తిప్పారం తండాలో రామాలయాన్ని నిర్మించడం గొప్ప పుణ్య విషయమని వారు తెలిపారు.

## పెళ్లి వేడుకల శుభకార్యంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో అంబేద్కర్ వాది దళిత సంఘ సభ్యులు మన్నె సాయికుమార్ సృజన వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులకు పెళ్లి వేడుకల శుభాకాంక్షలు తెలియజేసిన అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ నాయకులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, బాన్స్వాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారం, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎన్. నర్సింలు, అంబేద్కర్ సంఘం బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు దొనకంటి వినోద్ కుమార్, బోర్లం గ్రామ మాల మహానాడు అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలు, బోర్లం మాజీ వార్డ్ సభ్యులు మన్నె నాగభూషణం దళిత సంఘం నాయకులు గైని ప్రవీణ్ కుమార్, నెమిలి శంకర్, శ్రీకాంత్, బోర్లం మాల మహానాడు కోశాధికారి పోతురాజు సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వర్లు - లక్ష్మీ దంపతుల కుమారుడు రవికాంత్-రమ్య వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలోచింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా, ఏ ఎస్ ఐ లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,కాంగ్రెస్ నాయకులు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

### జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ



భక్తి భావం, త్యాగం,సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమా జంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని మహ్మద్ అజ్గర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని నాగులవంచ గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, హనుమంతరావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో చేర్పించే విధంగా గ్రామస్తులు, ఉద్యోగస్తులు కలిసి ప్రయత్నించాలని వారు కోరారు .శుక్రవారం నాగులంచ గ్రామపంచాయతీలో జరిగిన బడిబాట గ్రామ సభలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలతో సహా సన్నటి బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందని వారు తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో చదివిన చాలా మంది ఉన్నత శిఖరాలలో ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ,కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యతరిస్తున్నారని వారు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత , గొడ్డుగర్ల వెంకటేశ్వర్లు ,ఆయాలు, అంగన్వాడీ సిబ్బంది ,గ్రామ దీపికలు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు,కంభంపద్మ,కందిమళ్ళబుచ్చిబాబు,భహాటం ఫణిరాజు, బాషా, సాహెబ్, తురక.వెంకటేశ్వర్లు, పడిశాలయశోద పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025


# బిఆర్ఎస్ కాదు.. డిఆర్ఎస్

"మొదటి పేజీ తరువాయి"

ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించామ న్నారు. ఆరు నూరైన మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి నది జలాలతో మూసిని నింపుతామని తెలిపారు. గత 10 ఏళ్లలో గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఎస్ఎల్బీసీకి, డిండికి నిధులు ఎందుకు ఇవ్వలేదని? ఎందుకు పూర్తి చేయలేదని ?ముఖ్యమంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వం యాదగిరిగుట్ట మీద ఎవరు నిద్రించకూడదని నిషేధం విధిస్తే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిషేధాన్ని తొలగించి గుట్టపైకి వెళ్లే విధంగా ఏరా ్పటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం ద్వారా 80% ప్రజలకు కడుపుని ండా అన్నం పెడుతున్నామని, సన్న బియ్యం పై 11,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామని చెప్పారు. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న గంధమల్ల బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ ను 574 కోట్లతో చేపట్టి పూర్తి చేయనున్నామని, రిజర్వాయర్లో ఎక్కువ గ్రామాలు ముంపునకు గురికాకుండా రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.4 టీఎంసీలకు తగ్గించి 60 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా రూపొందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసి,డిండి ప్రాజెక్టుల తో పాటు, కృష్ణా నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల లను చేపట్టలేదని చెప్పారు.తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు .ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునియదిగానీబ కాలువ అన్నింటిని పూర్తి చేస్తామని, అయితే లిఫ్ట్ ఇరిగేషన్ల కింద భూసేకరణను పూర్తి చేసే బాధ్యతను సంబంధిత శాసనసభ్యులు తీసుకోవాల న్నారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఎస్ఎల్బిని పూర్తి చేస్తామని చెప్పారు. తుమ్మడి హట్టి ప్రాజెక్టుకు నీళ్లు తీసుకువచ్చిన విధంగానే ,గంధమళ్లకు నీళ్లు తీసుకువచ్చి సకాలంలో పూర్తి చేస్తామని. చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, భువనగిరి పార్లమెం టు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి చేస్తున్న పథకాలను వివరిం చారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నియోజక వర్గంలో ఏ ఎం ఆర్ పి కింద మిగిలిపోయిన 10 కిలోమీటర్ల ఉప కాలువ పనులకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని, తుర్కపల్లి మండలానికి ఇండస్ట్రి యల్ పార్కు మంజూరు చేయాలని, గుండాల కాల్వపనులకు నిధులు మంజూరు చేయాలని, బొమ్మలరామారంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలని, కష్టాల్లో ఉన్న మదర్ డైరీ ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి 574.56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి , యాదాద్రి భువనగిరి జిల్లా లో రూ.183 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఒకటో వార్డు నుండి 12వ వార్డు లలో 25.5 50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బిటి రోడ్లు ,స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులకు పనులకు , 7.50 కోట్ల రూపాయల వ్యయంతో కొలనుపాక లో చేపట్టనున్నహెచ్ ఎల్ బి నిర్మాణ పనులకు , 6 కోట్ల రూపాయల వ్యయంతో కల్వలలో చేపట్టే హెచ్ ఎల్ బి నిర్మాణ పనులకు , మోట కొండూరు మండల కేంద్రంలో 8.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్టేషన్ భవనాల నిర్మాణానికి యాదగిరి గుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలో 22.75 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులకు , 21.14కోట్ల రూపాయల వ్యయంతో ఆలేరు నియోజక వర్గంలో సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ పనులతో చేపట్టే బిటి రోడ్ల పనులకు , ఆలేరు మార్కెట్ యార్డులో 2.75 కోట్లు రూపాయల వ్యయంతో చేపట్టనున్న 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం ,మందుల సామెల్,ఎమ్మెల్సీలు శంకర్ నాయ క్, తీన్మార్ మల్ల న్న, శ్రీపాల్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా ఆమిథ్ రెడ్డి, పర్యటక్ శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి ఆకాన్స్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు .

## బాన్సువాడ పట్టణంలో బిజెపి నాయకుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ కార్యవర్గ సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ పట్టణ కార్య వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు, బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ముచ్చటగా మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నీతి నిజాయితీగా 16 గంటలు భారతదేశ ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, ఒక్కరోజు సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన పథకాల గురించి పట్టణ కార్యవర్గ సమావేశంలో మాట్లాడడం జరిగింది .మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని చెప్పడం జరిగింది. అంతేకాకుండా పట్టణ కమిటీ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆదేశాలతో పట్టణ పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ జనరల్ సెక్రెటరీగాఅందె చిరంజీవి. వంకర్ ఉమేష్. ఉపాధ్యక్షులుగా.. గజ్జల మహేష్. కొట్టం రామకృష్ణ. కొనాల విజయలక్ష్మి. గుడి గుట్ల అనిల్. పట్టణ సెక్రెటరీగా.. హారిక. గురజాల శివశంకర్. గూడ సాయికుమార్. ఓట్లం గారి వెంకటేష్ పట్టణ కోశాధికారి. సిద్ది బాలరాజ్ లను ఎన్నుకొని నూతన బాధ్యతలు అప్పగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బురునపురం విట్టల్ రెడ్డి, శ్రీకాంత్, విశాల్, భాస్కర్ రెడ్డి, తదితరు లు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్య క్షత్రియ మాజీ అధ్యక్షులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు పోతంగల్ కిషన్ రావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. నూతనంగా 45 కుటుంబాలతో ఏర్పడిన ఆరే క్షత్రియ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా కిషన్ రావ్ హాజరై పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఆర్య క్షత్రియ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయాలని సూచించారు. మన కులంలోని ప్రతిభావంతులైన నిరు పేద విద్యార్థులకు పట్టణంలోని అన్ని సంఘాలు ఒకటై ఐక్యమత్యంతో పోత్సయించాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన ఇద్దరు బాలికలను ఈ సందర్భంగా సంఘం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కిషన్ రావు, ముఖ్య సలహాదారులు పడిగెల రాజేశ్వరరావు వజీర్ శివాజీ రావు, జి. శ్యామ్ రావు, రామ చంద్రావు, హరి కిషన్ రావు, గంగాధర్ రావు, మోహన్ రావు తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం మహాదేవ్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొంపల్లి లో ఘనంగా జరిగాయి. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మనందరి బాధ్యతని చెట్లను నరకకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావి భవిష్యత్ తరాల కోసం వారి ఆరోగ్యం కోసం చెట్లను పెంచాలని ప్లాస్టిక్ ఇతర వాడకాలు వాడకుండా కాలుష్యాన్ని నియంత్రించాలని ట్రస్ట్ తరఫున మాట్లాడడం జరిగింది.ట్రస్టు తరఫున టాటా ఏసీ వాహనాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు ప్రకృతి గురించి కాలుష్యం గురించి అర్థమయ్యేలా రికార్డింగ్ పాటల రూపంలో చెప్పడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి పోలీస్ సిఐ. ఆర్.పి సింగ్ . జాయ్ కిడ్స్ స్కూల్ ఫౌండర్ సుధా, రాకేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ ఫౌండర్ రాకేష్ ,సురేఖ హాస్పిటల్ ఫౌండర్ సురేఖ , విజయ సాయి కాలేజ్ సిబ్బంది, హయతి కాలేజ్ సిబ్బంది, హాజరయ్యారు .ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ ని అభినందించారు.మహాదేవ్ సేవ ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు , విశాల, స్వాతి, సుజాత, ప్రసన్న గీత, లక్ష్మణరావు , వివేక్, దేవేందర్, కాలనీవాసులు హాజరయ్యారు. కాలనీవాసులు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మన అందరికీ ఉందన్నారు .జయభేరి పార్క్ కాలనీలో రోడ్లు గుంతలు ఉన్నందున నిత్యం యాక్సిడెంట్స్ అవుతున్నాయన్నారు.జయభేరి కాలనీలో పార్కులు లేనందున ఇక్కడ పార్కులు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అధికారులు త్వరగా రోడ్లను బాగు చేసి పార్కులు ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలకు తగిన న్యాయం చేయాలని కాలనీవాసుల కోరుతున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న పెంట్యాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రొద్దుటూరులోని శ్రీ శబరి కళ్యాణ మండపంలో వేముల వెంకటేశ్వరరావు, నాగరాణి కుమారుడు చి: రాము-భవానీల వివాహ వేడుకకు హాజరై నూత న దంపతులను ఆశీర్వదిస్తున్న చింతకా ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ,చల్లా శంభు లింగం, చల్లా వెంకన్న,బత్తుల వెంకయ్య , చల్లా ఆదినారాయణ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా మాతృమూర్తి పేరిట మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా మత్కేపల్లి నామవరం గ్రామంలో ఈరోజు మొక్కలు నాటడం జరిగినది.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తూ,పర్యావరణాన్ని కాపాడవలసిందిగా ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు మందడపు సుబ్బారావు సూచించారు. కార్యక్రమంలో అప్పారావు, నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి గోదమంగయ్య, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, మెట్టెల హేమంత్, బూత్ అధ్యక్షులు నర్సం శెట్టి కృష్ణయ్య, దేశన్ని గోపాలరావు,హరికృష్ణ నరేష్ వర్మ, బల్లి పిచ్చారావు వలమకొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వధువును ఆశీర్వదించిన కిషోర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రధాన కార్యక్రమంలో పాల్గొని వధువును ఆశీర్వదించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కిషోర్. పొద్దుటూరు గ్రామానికి చెందిన పుచ్చకాయల రాములు - కలమ్మ దంపతులకు కుమార్తె శైలజ ప్రధానోత్సనికి హాజరై నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు.

## నాగిరెడ్డిపేట్‌లో పర్యావరణ వారోత్సవాలు

### మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు పిలుపు!



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ప్రకృతికి పట్టం కడుతూ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెబుతూ నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు నిర్వహించినట్లు అటవీ శాఖ అధికారి వాసుదేవ్ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ,..పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు."మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం... అన్నీ ప్రకృతి ప్రసాదించినవే. అటువంటి ప్రకృతిని కాపాడుకోవడం మనందరి విధి," ఆయన అన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెరువులు, నదులను కాలుష్య రహితంగా ఉంచడం వంటి చిన్న చిన్న పనులు కూడా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడ తాయని ఆమె వివరించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమ్రీన్, రమేష్, నవీన్ , అటవీ శాఖ సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలు జరిగాయి.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

### - మొక్కలను నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం!

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారిని హేమచందన మాట్లాడుతూ,.. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చెప్పారు. "ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదు, పర్యావరణం పట్ల మనకున్న బాధ్యతను గుర్తుచేసే రోజు. ప్లాస్టిక్ కాలుష్యం భూమికి పెను ప్రమాదంగా మారింది. దీన్ని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు.అలాగే, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించవచ్చని హేమచందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీ ఖాన్, అరుణ, బీట్ ఆఫీసర్ సుల్తానా, అటవీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు , పాల్గొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మొక్కలు విరివిగా నాటాలని ప్రతిజ్ఞ చేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోర్లంలో స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌కు ఆర్థిక సాయం

### బోర్లం మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




జడ్పీహెచ్ఎస్ బోర్లంలో గత నెల రోజులుగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. శిక్షణ కేంద్రంలో సుమారు (10మంది ) నిరుపేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి 2500 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. తాను విద్యారంగంలో వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు తనకు తోచినంత సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది. నిరుపేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఆర్థిక సాయాన్ని అందించిన మాజీ ఎంపిటిసిని బోర్లం గ్రామ జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం వెంకట్ రమణ సార్ వారి అధ్యాపక బృందంఘనంగాశాలువా,మెమెంటల్ తోసన్మానించడంజరిగింది.ఈ కార్యక్ర మంలో జడ్.పి.హెచ్.ఎస్ బోర్లం హెచ్ఎం వెంకటరమణ సార్, బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్ , పద్మ శ్రీనివాస్ , సరిత మేడం, నరసింహచారి సార్, ఆనంద్ కుమార్ సార్, రాజ్ కుమార్ సార్, హమీద్ సార్, రత్నయ్య సార్ గంగాధర్ సార్, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీడీఓ ముజాహిద్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు జంగం భూదేవ్వ సాయిలు ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం నాడు భూమి పూజ చేసిన బాన్సువాడ ఎంపీడీవో ముజాహిద్, పంచాయతీరాజ్ ఏఈ హన్మంత్. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయికుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగోళ్ళ మోహన్, గ్రామ పెద్దలు విద్యాసాగర్ రెడ్డి, మన్నె చిన్న సాయిలు, జి. బాల్ రెడ్డి ,జంగం సంగయ్య ,కారోబార్ భాస్కర్ రావు ,తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
07-04-2025



# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం


### ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిగా ఘనత

### జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

**జమ్మూకాశ్మీర్:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని మోడీ ప్రారంభించారు. జమ్మూకాశ్మీర్‌లో పర్యటించిన మోడీ.. అక్కడ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన చీనాబ్ రైలు వంతెనను ఆవిష్కరించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించింది. ఈ వంతెన జమ్మూకాశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్–కౌరీ మధ్య ఉన్నది. కాశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. ఈ బ్రిడ్జ్‌ను ప్రధాని మోడీ జాతికి అంకితం ఇచ్చారు. ఇక తన పర్యటనలో భాగంగా సుమారు రూ.46,000 కోట్ల ప్రాజెక్టులకు కట్రాలో మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

### 'చీనాబ్' విశేషాలివే..!

చీనాబ్ వంతెనలో చాలా విశేషాలున్నాయి. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీడర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిసాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబారు రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. 2003లో వాజ్‌పేయి ప్రభుత్వం వంతెన నిర్మాణానికి ఆమోదం తెలుపగా.. పూర్తి కావడానికి 22 ఏండ్లు పట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా కాశ్మీర్ లోయకు దేశంలోని మిగిలిన ప్రాంతాలకు రైల్వే అనుసంధానం ఏర్పడింది. భూకంపాలు, గంటకు 260 కిలోమీటర్ల వేగంతో వీచే బలమైన గాలుల్ని తట్టుకోగల ఈ వంతెన జీవితకాలం 120 ఏండ్లు. ఆర్చ్ ఆకృతిలో నిర్మించిన ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు. ఈఫిల్ టవర్



కన్నా ఎత్తు ఎక్కువ. నదీగర్భం నుంచి ఈ బ్రిడ్జి 1,178 అడుగుల ఎత్తులో ఉన్నది. వంతెన నిర్మాణం కోసం 28 వేల టన్నుల స్టీల్, 6 లక్షల బోల్ట్‌లు వాడినట్టు తెలుస్తు న్నది. నిర్మాణ వ్యయం రూ.1483 కోట్లు. వంతెనకు ఇరువైపులా 93 డెక్ సెగ్మెంట్స్‌ను ఉపయోగించగా, ఒక్కోటి 85 టన్నుల బరువు ఉంటుందట.

## అధ్యక్షునిగా గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాను

### ప్రగతి నగర్ వన్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మాచర్ల విష్ణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల ప్రగతి నగర్ వన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి ముగిసినందున శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం అధ్యక్ష పదవికి మాచర్ల విష్ణు శాంతి ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో నామినేషన్ బుట్ట దాఖలు చేశారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ ప్రగతి నగర్ వన్ లోగల ప్రతి గల్లి గల్లి లో ఉన్న సమస్యలు తెలుసునని, అధ్యక్షునిగా తనను గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రగతి నగర్ వన్ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి కూకట్ పల్లి డివిజన్ లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, రఘు గౌడ్, శ్రీనివాస్, శంకర్ రావు,అనిత,మధు, త్రిమూర్తులు, నాగేందర్, బ్రహ్మం, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

### ప్రత్యేక పూజలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం దీన్ దయాల్ నగర్ కాలనీలో దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బస్తీ వాసులు, వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ విగ్రహ ప్రతిష్ట, శాంతి కళ్యాణంలో పాల్గొడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శివ చౌదరి , శ్రీనివాసరెడ్డి రాజేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, లక్ష్మణ్ రెడ్డి, ముత్యాల రెడ్డి, సాయిరాం, బన్నీ, సంజు,కుర్మయ్య, మల్లేష్, పాషా, యాదగిరి, రాజు, శ్రీకాంత్, పూజలో పాల్గొనడం జరిగింది.

## గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు మల్లి ఆధ్వర్యంలో కాపుల ఆత్మీయ కలయిక

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం కే పి హెచ్ బి కాలనీ 9 వ ఫేస్ లో గల ప్రెస్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజేశ్వర్ రావు (రాజా) బచ్చు మల్లి ఆధ్వర్యంలో కాపు ఆత్మీయ కలయిక ను నిర్వహించారు. కాపు సంఘం అభివృద్ధి తీసుకోవలసిన చర్యలు పై చర్చించారు. పలువురు పాలు విధాలుగా ఇచ్చిన సూచనలు దృష్టిలో ఉంచుకొని ఈ నెల 23న సమావేశానికి అందరం కలిసి సమావేశం లో సూచనలు పై నిర్ణయం తీసుకుందాం అని పెద్దలు వివరించారు. సమావేశంలో పెద్దలు భగవాన్, నారాయణ రావు, నరేన్, కొత్తపల్లి సుబ్బారావు, సత్యనారాయణ రావు, కొల్లా శంకర్, ప్రసాద్, యువ నాయకులు బచ్చు మల్లి, వల వల నాయుడు, సుభాష్, సుబ్బారావు, తుమ్మల మోహన్, బాలాజీ, పాపారావు, నాయుడు, మురళి, లడ్డు సాయి, ఇస్సు, నారాయణ, సుబ్బు, సుబ్రమణ్యం, గిరి నాయుడు, నిమ్మకాయల నాయుడు, మహిళా మణులు గాలి అనిత, ఏళ్ల శిరీష, తదితరులు పాల్గొన్నారు..

## తుండ్ల పద్మనాభ శర్మ సంవత్సరీకం నివాళులు : రాజేశ్వర్ రావు.



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు తుండ్ల పద్మనాభ శర్మ సంవత్సరీకం సందర్భంగా వారి కుమారుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని పద్మనాభ శర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు, అనంతరం గతంలో పద్మనాభ శర్మ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని స్మరించుకున్నారు...

## మోడీ పాలనలో అగ్రగామిగా నిలిచిన దేశం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



లింగంపేటు మండల కేంద్రంలో శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనపై మండల కార్యవర్గ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైలా కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం లింగంపేటు మండల కేంద్రంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు దత్తు రామ్ , మండల అధ్యక్షులు క్రాంతికిరణ్, రామచంద్రరు ప్రధాన కార్యదర్శి సుభాష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్రంలో మోడీ విజయాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన విజయాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని బిజెపి నాయకులు అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జిల్లా శాఖ పిలుపు మేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ సదాశివనగర్ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు మాట్లాడుతూ.. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలు, మరియు ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ మన బలగాల శౌర్య పరాక్రమాలను ప్రశంసిస్తూ 11 ఏళ్ల మోడీ పరిపాలన విజయాలపై ప్రధానమంత్రి ఎలాంటి అవినీతికి తాగు లేకుండా ఒక్కరోజు సెలవు తీసుకోకుండా నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపారు. అదే విధంగా పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి దగ్గర చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి గారు, మండల ప్రధాన కార్య దర్శిలు అమృత భూంరావు, చక్రధర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ రావు గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాయిలు, ఎస్టి మోర్చా అధ్యక్షులు చందర్ నాయక్,మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్,సాగర్, గంగాధర్ కార్యదర్శులు గంగాధర్, శక్తి కేంద్రం ఇంచార్జిలు సత్యం, వెంకటేశం, బూత్ అధ్యక్షులు, మరియు వివిధ పదాధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కేసీఆర్‌ను ఈటల ఇరికిస్తారా ?

"మొదటి పేజీ తరువాయి"

అతి కష్టం మీద ఈటల రాజేందర్ .. తన రాజకీయ భవిష్యత్‌ను కాపాడుకున్నారు. ఆ కోపం ఇంకా మనసులో ఉంటే మాత్రం కేసీఆర్ గురించి కీలక విషయాలు చెబుతారని.. లేకపోతే తాను కూడా ఇరుక్కుంటానని ఫీలయితే మాత్రం.. అంతా నిబంధనలకు అనుగుణంగానే జరిగిందని చెప్పే అవకాశం ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ కు వ్యతిరేకంగా స్టేట్ మెంట్ ఇచ్చినట్లుగా బయట ప్రచారం జరగకపోతే ఆయనకు సమస్యలు రావొచ్చు.

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

"మొదటి పేజీ తరువాయి"

కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై న్యాయస్థానం విచారించింది. ఆ తర్వాత కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పునిచ్చింది. అయితే, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

## మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్యమం చేసి జైలుకు వెళ్లిన వారిలో ఆత్మ బలిదానాలు చేసుకోని త్యాగాలు చేసిన వారిలో అత్యధికంగా మాదిగ బిడ్డలే ఉన్నారని అన్నారు ఆనాటి ఇందిరా గాంధీ కాలము నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీని కాపాడిన వారిలో మొదటి భాగంలో మాదిగలే ఉన్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇట్టి విషయాలను గమనించి మంత్రివర్గంలో ఇప్పటికైనా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల మందకృష్ణ మాది గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ శ్రీకారం చుడుతుందని హెచ్చరిస్తున్నాం.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూర్యాపేట ఉత్తర్వ్యాలపై , నాగారం మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఏస్ఐ అయిలయ్యా సంయుక్తముగా నాగారం మండలములోని ఎరువులు విత్తనాల షాప్ లను తనికి చేసి , ఎరువులు విత్తనాల స్టాక్ రికార్డులను తనికి చేయడం జరిగినది, రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అమ్మలని నకిలీ వితనాలు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని, లైసెన్స్ రద్దు పరచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు .BT 3 విత్తనాలు ఎవరైనా గ్రామలలోకి వచ్చి అమ్మిన రైతులు కొనుగోలు చేయరాదని , అట్టి BT 3 విత్తనాలు అమ్మిన కొనుగోలు చేసిన చట్ట రీత్యా కేసులు నమోదు చేస్తామని, ఎవరైనా అట్టి విత్తనాలు అమ్మితే అట్టి సమాచారం తెలియజేయాలని సూచించారు.

## పట్టణాల్లో జీ౦3 మోడల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, పేదలు నివసించే ప్రాంతాల్లో జీవనోపాధికి ఆటంకం లేకుండా జీ౦3 మోడల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. త ద్వారా పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కార్యరూపం దాల్చనుంది. అందులో భాగంగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్‌కు దూరంగా గత ప్రభుత్వం 42 వేల ఇళ్లను నిర్మించగా సుమా రు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారని, ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలన జరపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాల్లో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా నగరంలోని మురికివాడల్లో పేదలు ఉన్నచోటే జీ౦3 పద్దతిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు ఐటిడిఎ పరిధిలోని చెంచు, కొలం, తోటి, కొండరెడ్ల గిరిజనుల కోసం 13,266 ఇళ్లను మంజూరు చేశామన్నారు అంతేకాకుండా రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాల్లో ఇప్పటికే 8,750 ఇళ్లు మంజూరు చేశామని మొత్తం కలిపి ఇప్పటివరకు గిరిజనులకు 22,016 ఇళ్లు మంజూరైనట్టు ఆయన వెల్లడించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం పునఃప్రారంభం ద్వారా గిరిజనులకు పెద్దఎత్తున లబ్ధి చేకూరనుందని, ఇది వారి స్థిర నివాస కలను నెరవేర్చడమే కాక, భవిష్యత్ తరాలకు భద్రతను కల్పించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఇళ్లకు తక్షణమే లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహారించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999